# మదిలో నదిలా

Tejashwini Banka



POETRY & ILLUSTRATIONS

MADHILO NADHILAA

తేజశ్విని బంక

# MADHILO NADHILAA


Tejashwini Banka

B.A. II Year

TSWRDC, Nizamabad



SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Sri.D. RONALD ROSE

Secretary, TSWREIS

Book Title : **Madhilo Nadhilaa**
Author : Tejashwini Banka
Editor : Dr. K. Sandhya Deepthi
ISBN : 9789395944120
First Edition : 2022

Copyright© **Tejashwini Banka**
The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

The 100 A.M. Project
SCHOOL OF
EMERGING WRITERS
TSWRDC, Nizamabad
www.schoolofemergingwriters.com
schoolofemergingwriters@gmail.com/ 98495 47239

# భూమిక

కవిత్వం ఒక కళ అని కాలం చెప్పే వరకూ తెలియలేదు. కవిత్వం రాయాలని కలలేదు కోరికా లేదు, కాని మారుతున్న సమాజ పరిస్థితి పట్టించింది కలాన్ని, మోయలేనంత భారంతో దాయలేనంత బాధతో మొదలు పెట్టిన కవిత్వం కవ్వించింది. ఎవరి మీద చూపించాలో తెలియని కోపం ఎవరికి చెప్పుకోవాలో తెలియని ఆవేదన. అబ్దుల్ కలాంని గుర్తుచేసింది. క్రోదంతో పట్టిన కలం కాలంతో అడుగులు వేసి కవిత్వంగా మార్చింది నా కథనే కదిలించింది.

క్రోదం కదిలి ఆనందం అయింది, ఉత్సాహం రెట్టింపు అయింది, అంతే మొదలు పెట్టా మనుషుల మనుఘడను రాయడం. నా ఆశయాలకు తోడై ననుస్ఫూర్తితో నడిపించి తన విలువైన సమయాన్ని నా కొరకై కేటాయించిన అక్షయ తేలు గారికి కృతజ్ఞతలు.

అనుక్షణం చిరునవ్వులు వెదజల్లుతూ విద్యార్థుల హృదయాలను కళ్ళతో కవ్వించే స్వచ్ఛమైన మీ హృదయం మాకు కోవెల. మా అందరిని స్ఫూర్తితో ముందుకు నడిపించిన డా॥ కె. సంధ్య దీప్తి మేడమ్ గారికి మది ఆనంద ధ్వనులు చేస్తుంది. మా వెనుక ఉండి నడిపించిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు.

**తేజశ్విని బంక**

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

EDITING & ILLUSTRATIONS BY:
Akshaya Thelu

# Editor's Acknowledgement

Offering my heartfelt thanks to Akshaya Thelu (MPC III Year), TSWRDC, Nizamabad for offering her unceasing support in adeptly editing this work. My sincere thanks to Emmadishetty Gowthami, Graphic Designer, Nizamabad for patiently engaging in type setting and designing process and Alluri Krishna Prasad Garu, Paramount Publishers, Hyderabad for offering timely help with the allotment of ISBN's and also bringing out the printed version of the book. I appreciate Akshaya Thelu (MPC III Year) for helping the poet improvise her ideas into wonderful sketches in the book. I specially thank Ms. K. Lavanya, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank all my colleagues for extending their support towards all the reading and writing programs at the college.


I thank the following esteemed officials at the Head Office, TSWREIS, Hyderabad for their warm support, effective feedback and direction at every phase of the book publishing process and making the journey smooth for our young and upcoming authors — Chandrakanth Reddy Sir for patiently listening to us and giving their valuable time and inputs which helped us immensely to kickstart the writing activities, Dr. A. Bhanuprasad, for proficiently guiding us in overcoming lags and to speed up the publishing process, Muhammed Hussain Garu, for taking interest and introducing me to one of the best artists, Lingaraju Sir. My cordial thanks to Mr. Varun Sharma for showing earnest enthusiasm towards understanding the intellectual and creative contexts of student community and Dr. Pavani Ayinampudi for continually sharing and reflecting through her own poetic journeys; reinforcing a worthwhile literary engagement. I owe my sincere thanks to Government of Telangana for supporting literary projects as these which remain a cornerstone of scholarly repertoire and exchange.

My deep gratitude goes to Sri.D. Ronald Rose, Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects as we look forward to create an extensive creative expression among students — also for the the smooth execution of 100 A.M. project and supporting School of Emerging Writers at TSWRDC, Nizamabad.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

| S.No. | Title | Page. No. |
|---|---|---|
| 1. | నేను | 1-2 |
| 2. | ఎంతని లెక్కగడుతాం | 3-4 |
| 3. | ఎవరికి తెలుసు | 5-6 |
| 4. | ఆవేదన | 7-8 |
| 5. | వెలుగు వెళ్ళిపోయింది | 9-10 |
| 6. | రానే వచ్చింది | 11-12 |
| 7. | చుక్కల్లేని ఆకాశం | 13-14 |
| 8. | ఆవేష అశ్రువులు | 15-16 |
| 9. | తావు లేదు | 17-18 |
| 10. | భయమెందుకు | 19-20 |
| 11. | నేర్పించాలి | 21-22 |
| 12. | ఆహ్వానించాలి | 23-24 |
| 13. | ప్రవాహానికి ఎదురీదటం | 25-26 |
| 14. | ఏ మూలనుంది నా ధర్మం | 27-28 |
| 15. | నమ్మకం | 29-30 |
| 16. | ముస్తాబవుతుంది | 31-32 |
| 17. | తారల్లోకి వెళ్ళావు | 33-34 |
| 18. | ఆస్తి | 35-36 |
| 19. | జీవం పోస్తావు | 37-38 |
| 20. | మనస్సున్న మాదవులు | 39-40 |
| 21. | వెలుగు | 41-42 |
| 22. | ఊరు | 43-44 |
| 23. | మౌనం | 45-46 |
| 24. | సహన సావాసం | 47-48 |
| 25. | మారిన సమాజం | 49-50 |
| 26. | నేనెల ఆపగలను | 51-52 |
| 27. | ఆత్మ గోషించింది | 53-54 |
| 28. | దహించాలి | 55-56 |
| 29. | శిల్పి | 57-58 |
| 30. | ప్రేమ | 59-60 |

| S.No. | Title | Page. No. |
|---|---|---|
| 31. | బంగారం పండుతుంది | 61-62 |
| 32. | ప్రశ్నించింది | 63-64 |
| 33. | సెల్ఫిష్ | 65-66 |
| 34. | అనుభవం | 67-68 |
| 35. | చేయి జారింది | 69-70 |
| 36. | పొగడాలి | 71-72 |
| 37. | అలా చేశావేంటి | 73-74 |
| 38. | ఆత్మ | 75-76 |
| 39. | తప్పటడుగులు | 77-78 |
| 40. | నడిపిద్దాం కాలాన్ని | 79-80 |
| 41. | నయనం | 81-82 |
| 42. | పాదరసం | 83-84 |
| 43. | పిలుపు | 85-86 |
| 44. | సుతారి | 87-88 |
| 45. | చేపలు గాలిలో ఎగరలేవు | 89-90 |
| 46. | హత్తుకున్నాయి | 91-92 |
| 47. | యముడినై వెంటాడుతా | 93-94 |
| 48. | ఆడపిల్ల | 95-96 |
| 49. | గుర్తొచ్చింది | 97-98 |
| 50. | చెమటలు పట్టిస్తా | 99-100 |
| 51. | కాలనాగుని నేను | 101-102 |
| 52. | విలువ | 103-104 |
| 53. | మనోవేదన | 105-106 |
| 54. | పోరాడు | 107-108 |
| 55. | బతుకు | 109-110 |




# నేను

నేను తేజస్సుని,
ఎల్లవేళలయశస్సున్ని ప్రతిపాదించగలను.
నేను ప్రాణహితను,
పాపాలను కడిగెదను.
నేనొక అద్భుతాన్ని,
ఆందోళనను దరికి రానివ్వను.
నేను నారిని,
నవ లోకాన్ని సృష్టించగలను.
నేను అధర్మాన్ని ఖండించే అమ్మవారిని,
పాపాత్ములను పతనం చేసే ప్రళయకాలరుద్రుడిని.
కష్టాలను కౌగిలించిన కర్ణున్ని,
అమ్మని అర్థం చేసుకునే అర్జునున్ని.
నేను....
అంధకారాన్ని తొలగించే అఖండను.

# ఎంతని లెక్కగడుతాం

ఎంతని లెక్కగడుతాము,
అరికాలికి ముల్లు నాటనీయని అమ్మ ప్రేమని,
చీరకొంగున దాచుకునే చిన్ననాటి ప్రేమ.
కన్నీళ్ళు తుడిచే కౌగిలి ప్రేమ,
కవ్వించే నీ కనులప్రేమను,
ఎంతని లెక్కగడుతాము?
పలుమార్లు నవ్వించే నీ పెదాలప్రేమను,
నా గాయాన్ని చూసి నీ కళ్ళలో తిరిగిన
నీటిని ఎంతని లెక్కగడుదాం?
నా కడుపు నింపడానికి నీ కళ్ళు పడే
కలత ప్రేమ.
నా భవిష్యత్తుకోసం వేసే నీ బాట ప్రేమ.
నా ఆయువు కోసం అగ్నిఘోలంలా మండించే
నీ హృదయ ప్రేమ
ఎంతని లెక్కగడుతాము? ఏమని లెక్కగడుతాము?



Tejashwini Banka



## ఎవరికి తెలుసు

ఎవరికి తెలుసు? ఎప్పుడేమవుతుందో
నేడు కడుపు చెక్కలయ్యేలనవ్విన నువ్వు,
రేపు గుండెలు బద్దలయ్యేలఏడుస్తావేమో
ఎవరికి తెలుసు? చుక్కలు చూస్తు మురిసిన
నీ మది వాటిలో కలిసిపోతుందేమో.
మురవకు రంగును చూసి,
రేపు నల్లని మట్టిలో కలువక తప్పదు.
వీర్రవీగకు ధనముందని, రేపు
దాన్ని నీ కాటికాడ ఎవ్వరు పెట్టరు.
ఆనందపడకు అందముందని, చివరికి
ఆడికే, ఏడికి? నరకానికి నరుడివి కదా
నీకున్న నోట్లతో బాటలు వేసుకో
ఏడికో, తెలుసా? యమపురికి.

Tejashwini Banka

# ఆవేదన

నిను చూడాలని తపిస్తున్న నా కళ్ళను
మూయడానికి ఏ చెయ్యి అడ్డు రాలేదు
కాని, కాలుడు కఠినంగా మారి
గాలి దుమారం పెట్టించాడు
ప్రగల్భాలను ఎదురించి ప్రయాణించాలనుంది,
పరిస్థితి జాలి చూపించడం లేదు.
నిను కలువలేదని హృదయం అలిగి
సంకెళ్ళ శిక్ష వేసుకుంది.
నీ గొంతు వినలేదని
నా మాట మూగబోయింది.
బరువెక్కిన మది నీ
లాలన కోరుతుంది.
లక్ష దీపాలకాంతి అయిన నీ కళ్ళను
కౌగిలించాలని, ప్రతి పరీక్ష దాటుతున్న
కానీ.....,
ఏ ప్రాణి పాపమనట్లేదు,
వంచించి వంచించి వదిలేస్తున్నారంతా.
నిను చూడాలని, కన్నీటి
జలపాతంలో మునిగి తేలుతున్న.
నీ ఒడిని చేరేదాకా ఇలా,
కవిత్వం ఒడిలో తలదాచుకుంట.



Tejashwini Banka




## వెలుగు వెళ్ళిపోయింది.

ఆకలి తీర్చే నా అన్నపూర్ణాదేవి
ఏ మూలన దాగుంది?
చిరునవ్వు చెరగని నీ చెక్కిల్లను
ఏ పసి పాపలో చూసుకోవాలి?
వాయువు కూడా ఊకొట్టె నీ
సత్యపు వాక్కులు స్వర్గంలో నిద్రిస్తున్నాయా!
కిరణాలను రంగరించే నీ కళ్ళను
కలలో దాచుకున్న.
గాలిని కూడా భాదించని నీ
గానం కోసం గాయపడి చూస్తున్న.
ఆలయ గంటలు అరిచినప్పుడు
అర్థం కాలేదు,
అందనంత దూరం వెలతావని.
ధర్మాన్ని రక్షించడానికి దైవసన్నిధికి చేరావా?
ప్రపంచాన్ని ప్రశ్నించడానికి పరమేశున్ని అందావా?
ఒల్లు విరుచుకొని చూసే నింగికి నిన్ను
ఆపాలనిపించలేదా?
పసిడి బొమ్మవు కదా!
దొంగలు దోచుకున్నారు.
నీడనిచ్చిన నీ గది ఎవరికోసం వచ్చావని
నిలదీస్తుంటే....
కలత పడిన నా కంట్లో నీరే లేదు.
జ్వాలా దీపం లాంటి నిను
జాలిగా చూస్తు చేయిజార్చుకున్న.
మన్ను నిను దాచి మిన్నుకు చేర్చిందా?
అయినా తేలుసులే...
కాలనాగులకారడవిలో కాంతి ఎక్కువసేపు ఉండలేదు.

Tejashwini Banka

# రానే వచ్చింది

రానే వచ్చింది రాక్షసానందం,
ధర్మరెక్కలు కుప్పగూలాయి,
న్యాయ నయనాలు నేలకూలాయి.
ఆహా! ఇవి చూస్తుంటే మనస్సు పులకరిస్తుంది,
మది హర్షధ్వనులు చేస్తుంది,
దైవ కార్యాలు దొడ్డిదారి పట్టాయి,
వేద మంత్రాలు వెర్రి చూపులయ్యాయి.
క్రోద వ్యూహాలు కవ్విస్తున్నాయి,
అగాయిత్యాలు ఆకర్షిస్తున్నాయి,
అధర్మం అలుముకుంటుంది.
అధర్మ అగాయిత్యాలఆకర్షణ
మనస్సును చిందులు వేయిస్తుంది,
ఉత్సాహం ఉగ్రూతలూగుతుంది.



Tejashwini Banka




# చుక్కల్లేని ఆకాశం

అలజడి జీవితమిది
ఎటు చూసిన అటు చీకటి,
ఇటు దు:ఖం.
ఉరికొయ్యలకై ఊకొడుతూ
చూస్తున్నాయి, కళ్ళు
కన్నీటి సుడిగుండాలలో మునిగితేలుతున్నాయి.
బృందావనంలోనికి భ్రష్టులొచ్చారు,
ఇక ఈ అజ్ఞానపు కాలానికి సంకెళ్లెయ్యాలి.
పనిలేదా... అంటు పడగొట్టెవారు
కొందరైతే,
పెదవులతో జాలి చూపే వారు
ఇంకొందరూ.
ఇక విసుగొచ్చిన మనస్సు
        చుక్కల్లేని ఆకాశమే
ఏదైన చేస్తావు అనే మాట
        ఉషారెక్కిస్తుంటే,
నువ్వా? అనే శబ్ధం ఆత్మను అందత్వంలో
        ముంచేస్తుంది.
కర్మకు తోడు కాలం, తిష్టవేసి కూర్చుంది
వెక్కిరిస్తూ, వెర్రి చూపులు చూస్తూ.
ఉహల్లో సింగిడి పూసి
        తన్మయ పరుస్తుంది గాని,
నిజ జీవితమే నిస్సహాయంగా ఉంది.
        ఇంకా స్థితప్రగ్నత ఎలా వస్తుంది?
గతి గాలంలో చిక్కుకుంటే.

Tejashwini Banka

# ఆవేష అశ్రువులు

మంజీరా, కృష్ణ పరుగులు పెడుతున్నాయి
వేగంగా వచ్చాయి, వెలుగు నింపడానికి,
దాహంగా చూశాయి దహించడానికి.
పారుతున్న రెండు నదులు వెనుదిరగలేదు,
పాపాత్ములపతనం పట్టి పాపాలను
కడిగేయడానికి.
ఎగసిపడుతున్న అలలను ఆపడం
ఆకాశతరం కాలేదు.
ప్రవహిస్తున్న ప్రయాణం చూసి,
ప్రతీకారపు ధ్వనులు పరుగులు తీశాయి.
కలిసివస్తున్న నదులను ఆపడం
కట్టలతరం కాలేదు,
చెట్లు చేమలు చీల్చుకొని వస్తున్నాయి,
చెదరంగాన్ని చేదించడానికి.



Tejashwini Banka



## తావు లేదు

ఏం చేద్దాం? బతుకులు
చిన్నాభిన్నం అవుతున్నాయి.
రోజు రోజుకి కష్టాలకజాన
నిండుతూనే ఉంది.
మిన్ను విరిగి వెన్ను మీద
పడినట్లైతుంది.
పొయ్యి రంజుకోవాలంటే,
బతుకు కూలవ్వాల్సిందే,
ఊహలు మిద్దెలమీద మిద్దెలు కడుతున్నాయి,
నిజ జీవితంలోనే, నిల్చోవడానికి కూడ
తావు లేదు.
కాలంతో కలిసి నడుద్దామంటే,
అది శివాలెత్తి పోటు పొడుస్తుంది.

Tejashwini Banka

## భయమెందుకు?

భయమెందుకు? నీకు చావంటే
స్వచ్ఛంగా స్వాగతం పలుకు,
నీవు పక్కకు తప్పుకున్నావంటే,
వేరొకరికి దారివ్వడానికే.
నీవు, అంతిమ శ్వాస విడువడం అనివార్యం,
మరి చూపించు నీ విధ్వంసాన్ని.
నీ శ్వాస స్నేహం నిన్ను విడిచేలోగ,
కనులార్పకుండా చూడు, కాంతి పంచడానికి.
నీ చూపులే, చెరగని చరిత్రను సృష్టిస్తాయి.
మనసిచ్చి చూడు నీ మరణానికి,
అది ఎంతోమందికి మనోవేదన కావాలి.
భయపడకు బావిలో పడ్డానని,
నీ బాధలు భవిష్యత్తుకు బాటలు వేస్తాయి.



Tejashwini Banka



# నేర్పించాలి

కాలంలోని క్షణాలు కరిగేలోగా,
కనుతెరచిన కక్షలు కనుమరుగవ్వాలి.
మనస్సును చీల్చిన మాటలు మాయమవ్వాలి
చుట్టూ ఉన్న నాటకాన్ని నెట్టేయ్యాలి
కాలం కదిలి కర్మలను కనుతెరిపించాలి
కులుకేయని కన్నులను కాలంతో నడిపించాలి
మాట వినని మనస్సులు ముందడుగేయాలి
పలికే పెదాలు పట్టుదలకావాలి
మూగబోయే లోకానికి మెరుగు పెట్టాలి
జాలిగా చూసే జీవితాన్ని జ్వాలగా మార్చాలి
నవ్వే నరలోకానికి నెత్తురు తిలకం దిద్దాలి
అసత్య అక్రమాలను సత్య స్వరూపం చేయాలి.

# ఆహ్వానించాలి

నిద్రించాలనుంది నీడలను చూసి,
పడుకోవాలనుంది పందాలు వేసి,
కదిలెల్లాలనుంది కలుషితం చూసి,
వదిలెల్లాలనుంది విరుద్దాలు మోసి,
గాలి అవ్వాలనుంది గోర ఘర్షణ చూసి,
చుక్కనవ్వాలనుంది చిల్లర ప్రజలను చూసి,
నీరు అవ్వాలనుంది నిరీక్షణ చేసి,
అగ్ని అవ్వాలనుంది నెత్తురు దాచి,
భూమవ్వాలనుంది బాధను మోసి,
ఆహ్వానించాలనుంది మృత్యువుని కలిసి.



Tejashwini Banka




## ప్రవాహానికి ఎదురీదటం

అలవాటైంది కష్టాలప్రవాహంలో ఎదురీదటం,
చేప పిల్లలకన్న చురుకుగా ఈదగలం,
చిన్ననాటి విద్య కదా.
ప్రవాహం గురించి తెలియని
ప్రకృతి పాపమంటుంది.
చుక్కలేడ్చాయి, మబ్బుపొరల్ని చీల్చుకొని
సూర్యుడు తొంగి చూస్తున్నాడు.
చెక్కిలిగింతలు పెట్టే చినుకులు
చెరగని ఆశ్రువులు అయ్యాయి.
కత్తిని ఓడగా చేసి ప్రయాణించాము,
గునపాలను గుండెల్లో దాచుకోలేమా?
కన్నీటి చుక్కలను లెక్కబెట్టిన నాలుక
మనస్సు ముక్కలను మదిలో దాచుకోగలదు.
సముద్రాన్ని సైతం ఈదాము
చిన్న నది ఈదడం ఆశ్చర్యమా?
కాని ఎందుకో తెలియదు,
నది ఎంత చిన్నదైన దాని లోతు చాలా ఉంది.


Tejashwini Banka

# ఏ మూలనుంది నాధర్మం

ఏ మూలన దాగుంది నా ధర్మం?
మసిబట్టిన ఈ మానవ లోకాన్ని
శుద్ధి చేయడానికి రా...
నిన్ను నమ్మిన నన్ను ఒంటరిని చేస్తావా?
నీ వేలు పట్టుకొని నడిచిన నా హృదయాన్ని
చీకట్లోకి నెట్టేస్తావా?
కర్మనే కార్యమనుకొని నడిచే నా కళ్ళలో
కలలనే మిగిలిస్తావా?
ధర్మం పలికిన నోట దు:ఖం రానివ్వవనుకున్న
కాని, ధర్మాత్ములకేగా దు:ఖం ప్రాప్తించేది.
ధర్మం నమ్మిన నన్ను
అధర్మం అనే మబ్బు పొరలు కమ్ముకున్నాయి.
ధర్మాన్ని చేరుకునే ప్రయాణంలో,
అధర్మ గడపతడుతున్నానేమో అని భయంగా ఉంది.
ధర్మ అధర్మాలను పరిశీలించే నా కళ్ళలో,
కాలప్రయాణం కనిపిస్తుంది.
యశోదా పుత్రుని మాట మనస్సుని బ్రతికిస్తుంది,
అధర్మం పెరిగినప్పుడు ధర్మసంస్థాపనకు వస్తానని.



Tejashwini Banka



# నమ్మకం

ప్రపంచాన్ని నమ్మడం మానెయ్యి,
పట్టుదలను నమ్ముకో ఓటమి ఉండదు.
కజానాని నమ్మకు కాలిపోతావు,
కాగితాన్ని నమ్ముకో కాంతి పంచుద్ది.
కొవ్వొత్తిని నమ్మకు కరిగిపోతది,
జాబిల్లిని నమ్ము వెన్నెలై వెంటే ఉంటది.
చెవులను నమ్మకు చెడిపోతావు,
కళ్ళను నమ్ముకో కన్‌ఫ్యూజన్ ఉండదు.
నింగిని నమ్మకు ఉమ్మితే నీపైనే పడుద్ది,
నేలను నమ్ముకో తనువులో దాచుకుంటది.
ఆయుధాన్ని నమ్మకు అశ్రువులకు లోనవుతావు,
ధైర్యాన్ని నమ్ముకో ధీరుడవవుతావు.

## ముస్తాబవుతుంది

అందాలకోసం అద్దం చూస్తూ మురిసేవాడికి
అవతలివాడి గురించేం తెలుస్తుంది,
అంటే...
అద్దం రెండవ వైపు కనిపించదు కదా!
మనలాంటి మామూలు మనుషులకు తెలియదు,
మనస్సును చూపే అద్దం మౌన భాష
మాట్లాడుతుందని.
మహాత్ములకే తెలుసు,
మాలీన్యపడిన మనసులు చూసి చూసి
మసకబారిపోయి మూలనపడిందని.
మసకబారిన అద్దం శుద్ధి కావాలంటే,
మంచెరిగిన మనసొచ్చి ముందునిల్చోవాలంట.
మరి మంచెరిగిన మనస్సును
మహాప్రస్థానంలో వెదుకుదామా?
మరోజన్మకు సిద్ధం చెద్దామా?
ఇంతకు అది మన మాట విని
పునర్జన్మకు సిద్ధమవుతుందా?
మసకబారిన అద్దంలో
ముకాందాలను చూసుకోవడానికి
ముస్తాబవుతుందా!



Tejashwini Banka



# తారల్లోకి వెళ్ళావు

మండే ఎండలో, నీవు
మంచు కురిపించెదవు.
మసకబారిన చీకట్లో వెలుగునింపిన
బాటసారివి.
నాగుబాములతోని నాట్యమాడేవు,
పైరు పిల్లలతోని పరుగు పెడతావు.
ఏ తల్లి కడుపు నింపడానికో
నీ కడుపు మాడ్చేవు.
కష్టించే నాగలి కదిలించడానికి
దారగా పోస్తావు కన్నీళ్ల ఏరులు.
కఠిన భూమి కనుగుడ్లు తెరపించి,
కనకంబు పండించెదవు కారడవిలోకూడా.
జలజలపారేటి జలపాతం కోసం,
జాలిగా చూస్తావు జారవిడిచి తనువును.
చేదును మింగెదవు చెరుకుపంటకు నువ్వు
ఆవిరైన నీ కన్నీళ్ళు
ఆగని అశ్రువులు అయినా బాగుండు,
నీ పొలం దప్పిక తీర్చేవి.
చినుకు రాలలేదని కోపం వచ్చిందా?
తాడు పట్టుకొని తారల్లోకి వెళ్ళావు.

Tejashwini Banka

## ఆస్తి

మనస్సున్న మనిషికి మనుగడైనావు,
తలదాచుకున్నాము నీ నిండు గర్భంలో,
తాతతండ్రులనుండి వచ్చి తరగని
ఆస్తివైనావు.
తేలి ఆడేము నీపై తేనెటీగల్లా,
నిదురపోగలము నీ ఒడిలో
చంటి పిల్లల్లా.
హాలికుని హస్తాన్ని తాకిన
ప్రాణ స్నేహితుడివి,
పసిపిల్లలపాలబలపాలు తడిపిన
పంచదారవు నీవు.
అమ్మలాగ లాలించి అవసరాలు తీరుస్తావు,
ఆత్మీయుడిలా వచ్చి హత్తుకుంటావు.
కెరటాలు వచ్చిన కౌగిలిస్తావు,
గడ్డపారలతో నీ తనువు తాకినా
గర్వంగా ఉప్పొంగుతావు.
ధానధర్మాలకు దాతవు నీవు,
కల్పవృక్షాలను కనిపెంచినావు,
ఎంత సహనమమ్మ నీకు.



Tejashwini Banka



# జీవం పోసావు

రుచి లేని నువ్వు రుగ్వేదాలు పలికే
పెదాలను తడుపుతావు.
రంగులేని నీ తనువు
తరతరాలదాహం తీర్చింది.
సువాసన లేని నువ్వు స్వర్ణాలను పండిస్తావు
మైల్ల దూరంలో ఉన్న మనస్సుని తాకుతావు
ఆడుతూ పాడుతూ అలలై వచ్చి
అనువనువు తాకుతూ ఆదరిస్తావు
ఆకారం లేని నువ్వు ఆయుష్షు పోస్తావు
మనస్సున్న నువ్వు మట్టితో కూడా మాట్లాడగలవు
మారుమూలలకు వెళ్ళి మాగాన్ని పలకరిస్తావు
మట్టిలో జీవాలగొంతు  తడిపెదవు
ఆకలిదప్పులను తీర్చే అక్షయ పాత్రవు
స్నానపానాదులను సమకూరుస్తావు
మట్టిలో సారాన్ని వెంటదీసుకువచ్చి
పొలముకు ఎరువుగా జలమునందిస్తావు
చేప పిల్లలను లాలించే
చల్లని తల్లివి
పాయలై పారుతూ వచ్చి
పాపాలను కడిగెదవు
జీవం పోసిన నువ్వు జీవనదివైనావు.

Tejashwini Banka

## మనస్సున్న మాదవులు

అందరూ చూద్దాం చేద్దాం అనేవారే,
నాలుగు గోడలమధ్య మాట్లాడిన మాటలు
నలుగురు ముందు తలదించాయేంటి?
ఓ.... నర్వస్‌నెస్ ఆ! లేక నాకెందుకనా...
కాదు కాదు నటించడానికేమో!
ఉరుములకెపుడు పంటలుపండవు,
సూర్యకిరణాలు మీద పడినప్పుడే విత్తనాలు
మొలకెత్తుతాయి.
మరి ఈ ఉరుములు మెరుపులు దేనికి,
భయం పెంచడానికా?
అలా చెప్పాలిగా మరి
మీ అంతరాత్మను అర్థం చేసుకోని
అర్థమనస్కులం.
సద్గున సహాయ మూర్తులారా!
ఊబిలో పడినవాడికి కూడా చిటికన
వేలిచ్చి సహాయం చేస్తారు.
మనస్సున్న మాదవులారా...
మమ్ము కపటంతో కాపాడే
మీ మాయా మజిలీ బలేగుంది.



Tejashwini Banka



# వెలుగు

మీ కన్నబిడ్డల్లా మమ్ము, కనురెప్పలా కాపాడుతారు
పెన్సిల్లా, మేము ఎన్ని తప్పులు చేసినా
ఎరెజర్‌లా మీరు సరిదిద్దుతారు.
పొద్దస్తమానం కష్టపడే మీరు,
మా నుండి ఆశించేది కేవలం ప్రశ్నలా?
అలసట లేని మీ కళ్ళలో,
మేము కొత్త ప్రపంచాన్ని వెతుకుతాము.
చిన్నవైన మా మనస్సులో మీరు,
మరో లోకాన్ని చూస్తారు.
బెత్తం పట్టిన మీ హస్తాలు,
మా భవిష్యత్తును బతికిస్తాయి.
చెవులు పట్టిన మీ చేతులు,
మాకు చెరగని జ్ఞాపకాలు.
అభివృద్ధికి అద్దం పట్టేవారు మీరు,
విజయాలకు ఊతం పోసేది మీ నవ్వు.
మీ విద్యార్థి జీవితంలో,
మీరు జ్వాలదీపమై వెలుగుతారు.

Tejashwini Banka

# ఊరు

పచ్చని పోలాలు,
చెరుకు కట్టలు,
గుళ్ళు, ఒళ్ళు, ఇళ్ళు, పొలాలు.
కుమ్మరి కుండలు, తాటి కల్లులు,
మంచి గుళ్ళు, చక్కటి చెట్లు.
మంచు గుట్టలు, చల్లని నీరు.
నల్లని గుట్టలు, నాగుని పుట్టలు.
తేనెటీగలు, చిలుక పక్షులు.
దండమాలలు, చాతక పక్షులు.
మంచి మనుషులు, గొప్ప మనసులు
చల్లని గాలి, చెదరని బావి
తలతలమంటు మెరిసే వీది,
కిలకిలమంటు నవ్వే నదులు.
ఎంత చదివిన చాలని చదువు,
ఉపాధ్యాయులు, ఉద్యోగాలు.
ఊరికి ఇచ్చేది ఏముంటుంది,
ఇంకెముంది రుణమొక్కటే.
పదకొండేల్లలో రాసిన కవిత్వం
కనులముందుకొచ్చి కవ్వించింది.



Tejashwini Banka



# మౌనం


మౌనంగా ఉన్నానంటే మాటలు రావని కాదు,
వాస్తవికాలను చూసి గొంతు మూగబోయింది.
నోరు మాట్లాడకపోయిన,
గాయపడిన మదిలో ప్రశ్నాపత్రం
అగ్నిజ్వాలై సమయం కోసం నిరీక్షిస్తుంది.
మౌనానికి మనసుంటుందని మరోసారి తెలిసింది,
చెప్పుకోలేదు, చేరదీయలేదు,
ఉక్కిరి బిక్కిరైన ఊపిరిని
ఉచ్చులో ఉంచగలదు.
ఆవేష ఆక్రోదాలపై ఆయుధం నీవు,
తప్పుదారి పట్టిన మనస్సుకు
క్రమశిక్షణ నేర్పిన తల్లివి నీవు.
మృగసింహ క్రోదాన్ని బందించిన
వలుపు నీవు,
నా సోదరివి నీవు,
నా స్నేహానివి నీవు.

# సహన సావాసం

నటులమే కాని మనుషులముందెప్పుడు నటించలేదు,
చేయందించాము కాబట్టి, ఛీఛీ అన్నారు
ఓర్పుతో ఉన్నాము, ఒంటరిని చేశారు
న్యాయం మాట్లాడాము, నెట్టేసారు
ఎదిగే వారిని లాగే మీకు,
ఒదిగిన మనసెప్పుడు గుర్తొస్తుంది?
కన్నీటి ప్రవాహంలో విషపు చుక్కను చూశారు,
కుండెడు క్షీరాన్ని కలుషితం చేసే
విషపు చుక్కను చూసిన మీరు,
మనస్సు నుండి జారే నేతి బొట్టును
చూడలేదే?
కలుషితం మా మనస్సులో ఉందా?
కన్నీటిలో విషాన్ని చూసే మీ నేత్రాలలో ఉందా?



Tejashwini Banka



# మారిన సమాజం

నాటి స్మృతులతో నేటి వాస్తవికాలను
తూలనాత్మకంగా పోల్చి చెప్పలేము,
నాడు నేడు దీర్ఘాలతేడానే ఉంది
కాని, దిశలు మార్చేస్తుంది.
కాలం కలలాగా కనిపిస్తుంది,
కంఠాలకు అధర్మ శక్తితోడై ధ్వని
వేగం పెంచాయి.
ఆనాటి పలకరింపులు ఈనాటి ప్రశ్నలయ్యాయి,
అప్పటి ఆదరణ ఇప్పటి అవకాశం.
నాటి గాయం నేడు బాదిస్తుంది,
కుశలమడిగిన నోర్లు కక్ష కట్టాయి.
అప్పటి బంధాలు ఇప్పుడు బాధలయ్యాయి,
భాందవ్యాలు భాదితులయ్యాయి.
నాటి మనస్సు నేడు ముక్కలైంది,
ఎన్ని మారినా,
నాటి నిజాయితి ప్రశ్నలకు, నేడు
అబద్దపు సమాధానాలే తోడయ్యాయి.

Tejashwini Banka

## నేనెలా ఆపగలను

తప్పుడు నిర్ణయాలతో పోటీపడే
నయనాలను నవ్వించలేను, నెట్టేయలేను
ఆకాశం కూడా ఆపలేని జలపాతాన్ని
నేనెలా ఆపగలను?
సహించే వారంత సద్గునులైతే, మరి
దహించే వారంతా దారిద్ర్యులేగా!
దహనానికున్న విలువ దానానికి లేదు,
నిప్పు కదా, అగ్ని దేవుడని పూజిస్తున్నారేమో!
ధర్మాత్ములని దగ్గరికి రానివ్వడం లేదు,
అధర్మాన్ని హత్తుకుంటున్నారు.
కళ్ళు కలలై చూస్తాయి, ఏదో ఓ నాడు
అధర్మమే ఆయుధమై మీ డొక్క చీల్చుతుంది.
ధర్మమే దగ్గరకొచ్చి దయ చూపుతుంది
ధర్మం దరికి రాకపోయినా బాధలేదు,
కాని అధర్మ ముసుగులో మునగలేను.



Tejashwini Banka



## ఆత్మ గోషించింది

మనస్సు మారింది, ఆత్మ గోషించింది
కంట్లో నుండి రక్త ప్రవాహం జారింది.
చీకట్లో దీపం కావాలనుకున్న,
ఆకాశంలో నక్షత్రం అవ్వాలనుకున్న,
ముంగిట్లో మూర్ఛపోయేలా చేశారు.
మెత్తని కత్తితో కోసే బాధ, మనిషికి
తెలియకున్న, మనస్సుకి తెలుస్తుంది.
మాయ చేస్తారంటే మురిసిపోయాము, కాని
మోసం చేయ్యడం అస్సలురాదు.
గౌరవంలో గర్వం చూస్తారు,
నమస్కారంలో నిష్కరమణ చూస్తారు,
ఇక మీరు మనుషులమనసెప్పుడు చూస్తారు?
ఆత్మనేం చూస్తారు అది పడే గోషనేం చూస్తారు?

Tejashwini Banka

# దహించాలి

గొంతు పెంచడం కాదు, ముందు
నీ మాటకున్న విలువను పెంచుకో.
కష్టానికే తప్ప, కబుర్లకు ఫలితం దక్కదు.
ధర్మం కోసం నిరీక్షించే కళ్ళను, దహనం
చేసే ఈ దారిద్ర్యపు లోకాన్ని,
దరిదాపులో లేకుండా దూరం పెట్టాలనుంది.
నక్షత్రాలను సైతం నవ్వులపాలు చేసే
ఈ మనుషులను, నయనాలతో కాల్చివేయాలనుంది.
అర్థం చేసి చేసుకోని ఈ అర్థమనస్కులు,
ఆరుద్ర పురుగులా అంతరించాలి.
ధర్మ యుద్ధం కోసం పోరాడే, మా
మనస్సులు మౌన ఖడ్గం త్యజించాలి.
ఇక కాలాన్ని అల్లకల్లోలం చేయడానికి
ధరించిన, మీ క్రోద శస్త్రాన్ని సద్వినియోగం చేసుకోండి.



Tejashwini Banka



# శిల్పి


ఆ ఎండిన కొండలను, ఎగిరే పక్షిని చేశావా!
నిలబడి ఉన్న రాయిని, నాట్యం చేయించావా!
బండలను బాలలను చేశావా?
అది రాయా మైనపు ముద్దా,
అంత సున్నితంగా చెక్కుతున్నావు.
నిర్జీవులకు ఊపిరి పోసి, సజీవులను చేశావా?
చీరకట్టి చిత్రాలు చేశావా?
రాళ్ళను ప్రేమజంట చేశావట కదా!
ఏంటి ఇదంతా నువ్వే చేశావా!
ఆశ్చర్యంగా ఉందే, నువ్వసలు మనిషివేనా,
మానవ లోకానికి మాధుర్యానిచ్చే మరో
మాదవుడివా? సరే అయితే విను,
అందమైన ఆకారాన్ని చెక్కే నీ చేతులకు
చిరునవ్వులధ్వనులు వినిపిస్తాయి.
చెరగని చరిత్రలు సృష్టించే మీ కళ,
కష్టించే మీ మనస్సును కౌగిలిస్తుంది.

# ప్రేమ

ప్రయాణాన్ని ప్రశ్నతో పలకరిస్తావు,
పరుగెత్తేవాడిని పట్టుకొని లాగేస్తావు.
కలలుకనే కళ్ళలో కన్నీరు తెప్పిస్తావు,
నవ్వించే పెదాలను మురిపిస్తావు,
నదిలా ముందుకు సాగే హృదయానికి
ఆనకట్ట వేస్తావు.
ప్రపంచం ఈది చూసేవాడికి,
నువ్వే ప్రపంచం అవుతావు.
ముళ్ళోకాలు చూడాలనుకున్న ముఖాన్ని,
ముప్పుతిప్పలు పెట్టిస్తావు.
కష్టపడే వాడిని కలుషితం చేస్తావు,
చెయ్యందించే వాడిని చేతకాని వాడిలా చేస్తావు.
నా అనే వారిని నెట్టేస్తావు,
నమ్మి నమ్మని విషయాలకు నవ్వులపాలు చేస్తావు.



Tejashwini Banka



## బంగారం పండుతుంది

సాహసం సరిగ్గా లేనప్పుడు,
సూక్తులప్రయోజనం లేదనకు.
నిరంతరం చదవనిది,
నిజజీవితం గురించేం తెలుస్తుంది.
నడుం వంచినప్పుడే, నవాబు నైజం వచ్చేది
ముందు ముళ్ళుకున్న కఠినత్వాన్ని తాకితేనేగా,
పూలకున్న సుకుమారాన్ని గ్రహించగలము.
చేతకాదని చేదే బావి దగ్గరికా!
ఎదగాలనుకున్నవాడు ఎండమావిని
కూడ ఈది చూస్తాడు.
ఆశను ఆయుధంగా చేసుకోవాలిగాని,
నిరాశను వెంటబెట్టుకుంటారా!
బాధ్యతతో ముందడుగేస్తేనే,
బీడు భూమిలో బంగారం పండుతుంది.
వెలుగుని వెనుదిరగక చూడు,
చీకటి తలొంచుతుంది.
నిజంవైపు అడుగులేయి, నదులు కూడా
నడుం వంచి నమస్కరిస్తాయి.


Tejashwini Banka

# ప్రశ్నించింది

పెను గంగకు తడపడని పాదాలు,
మిని గాలికి ముసుగేసాయి.
శూన్యంలో రంగులమేడను కట్టే కళ్ళకు,
వేగు చుక్క కరువైపోయింది.
భయం లేకుండా నడిపించే, భరోసా బాట
భయంకరంగా ప్రశ్నిస్తే?
జాలిగా చూడాలా! జవాబు తెలియక
మతనపడుతున్న మదిని ఓదార్చాలా!
కాలంతో ప్రయాణించాలంటే, కంట్లో వేలు
పొడుచుకోక తప్పదా?
రవితో పోటీ పడి ప్రకాశించే కళ్ళున్న,
కాళ్ళ తడబాటును ఆపలేదు.
బరువెక్కిన, ఎదని బాధలో దాచాలా?
కన్నీళ్ళతో కరిగించాలా?
కనుతెరపించి సమరానికి పంపే కాలం
కనుమూసిన కలలైంది.
నీరందించే నింగి కూడ,
నిట్టూర్పుగా చూసే మనస్సు దాహం
తీర్చలేకపోయింది.
ఇక నిరాశపడి నిల్చోవాలా,
నీటి కోసం నింగి త్రోవ పట్టాలా?



Tejashwini Banka



# సెల్ఫిష్


నీ కళ్ళను చూడాలంటే భయంగా ఉంది,
ఎక్కడ ఉప్పెన ముంచేస్తుందో అని.
పామున్న ఇంట్లోనే పగకు తావుంటది,
మరి పాలు పోసి పెంచిందెవరు?
ఆ విష నాగు ఎవరో తెలుసా?
నువ్వే....
నీ అంతరాత్మ, ఆత్మశుద్ధి లేని వారికి
అంతరాత్మే శత్రువు.
అసూయనే మింగి బతికావు,
ఆత్మీయులను పంజరంలో బందిస్తావా?
వారు నీకు ఎర చూపి
గాలమెయ్యగలరు.
కపటపు కారణాలు చెప్తావా,
అవి కాలుడి ముందు నిలబడవు.
ఉరుములతో పంటలు పండించాలనుకున్నావు,
ఇప్పుడు నీవు కురిపించే వాన చినుకులకు
కూడ విలువలేకుండా పోయింది.
ఇప్పటికైన సెల్ఫిష్ అనే టాబ్లెట్
మింగడం మానేసి,
సెంటిమెంట్స్ అనే సెలైన్ ఎక్కించుకో.

# అనుభవం

అమ్మ కళ్ళలో అశ్రువులు అనుభవం
అర్ధరాత్రులఆలోచన అనుభవం
వెటకారాలు చూడడం అనుభవం
వెర్రి నవ్వులు వినడం అనుభవం
మౌనం ఆయుధంగా చేసుకోవడం అనుభవం
కన్నీళ్ళు కడుపులో దాచుకోవడం అనుభవం
ఒంటరిగా నడవడం అనుభవం
శూన్యంలో ప్రయాణించడం అనుభవం
దరిద్రాన్ని చూడడం అనుభవం
నమ్మి మోసపోవడం అనుభవం
చప్పుడు రాకుండా ఏడవడం అనుభవం
నవ్వడం అనుభవం, నవ్వించడం అనుభవం
కానీ నవ్వులపాలు కావడం అనుభవం
అవుతుందనుకోలేదు.



Tejashwini Banka



# చేయి జారింది

చేయి జారింది కాలం చూస్తుండగానే,
ఆనాడు చిందులు వేసిన మది
ఇప్పుడు చీకట్లో కూర్చుంది.
గలగలపారే నదిని చూసి
మురిసిన కళ్ళు,
ఇప్పుడు ఆ నీటిని ఒడిలో దాచుకున్నాయి.
8 ఏళ్ళ వయస్సులో విన్న మాటలు,
18 ఏళ్ళకు అర్థమయ్యాయి.
ఎప్పుడు పెద్దవుతామని చూసిన కళ్ళు,
అనవసరంగా ఎదిగామని రోధిస్తున్నాయి.
ఎంత అందమైన బాల్యాన్ని కోల్పోయామో!
అశ్రువులు కూడా ఆనందంగా కనిపించేవి,
తిట్లు కూడ తీయగా వినిపించేవి.
అమ్మ చెప్పిన మాట అనుక్షణం గుర్తొస్తుంది,
ఎదిగే కొద్ది మీకింకా తెలుస్తుందని,
భయంగా ఉంది, ఇంకా ఎన్ని విచిత్రాలు
తెలుసుకోవాలో, ఎన్ని చిత్రాలు మదిలో దాచుకోవాలో.

## ఏమని పొగడాలి

ఏమని పొగడాలి నిన్ను,
హార్ట్ లేని ఆర్టిఫిషియల్ మ్యాన్,
హ్యూమానిటి లేని హ్యూమన్.
టెక్నాలజిని కూడా టెన్షన్ పెట్టిస్తావు,
సైన్స్‌ని కూడ సైలెంట్ చేస్తావు,
టైమ్ వాల్యు తెలియని నువ్వు,
ఎప్పుడు టైమ్ వేస్ట్ చేస్తావు.
మనుషులవిలువ తెలియక,
మానిఫెస్ట్‌ని మారుస్తావు.
బీదలగురించి తెలియక,
బ్లాక్ మేల్ చేస్తావు.
బ్యూటి కోసం వెతికే నీ మనస్సుకు
చెప్పు, ముందు డ్యూటిని చూసుకొమ్మని.
కన్‌ఫ్యూజన్‌లో ఉన్న నీ కళ్ళకు
క్లారిఫై చేసుకో,
ముందడుగేయి మోరాలిటీ కోసం,
మోసాలకోసం కాదు.




Tejashwini Banka




## అలాచేశావేంటి

ఏంటీ, నువ్వు అలానే చేస్తావా,
నువ్వు కూడా నన్ను నమ్మవా,
నేను నమ్మక, నువ్వు నమ్మక
మరి నాలోని నన్ను ఎవరు నమ్ముతారు?
ఒక్కసారి ధైర్యం కూర్చుండి పోయింది
అలా చేశావేంటి?
నా మిత్రులందరికి చెప్పేసా,
నాలోని నన్ను నమ్మడానికి నా అనే,
నా నీడుందని.
నా నమ్మకాన్ని ఒమ్ము చేశావు కదమ్మ,
నువ్వున్నావన్న ధైర్యంతో కదా
చీకట్లో కాలు మోపా.
ఏంటి, చీకటంటే నాలోని నాకే కాదు,
నా వెనుకుండే నీకు బయమే.
తోడుంటావని తొందరపడ్డ
కాని, నువ్వు కూడా
అందరిలా తొంగి చూశావు,
ఒంటరిగా నెట్టేసావు చీకట్లోకి.

## ఆత్మ

ఏదో బాధ మనస్సుని కూల్చివేస్తుంది,
తెలియకుండానే కన్నీరు నేలను తాకుతుంది,
గుప్పెడంత గుండె గవ్వలచప్పుడు వినిపిస్తుంది,
ఆవేదన వచ్చి హత్తుకుంటానంటుంది,
మనస్సు మైల్ల దూరం పరిగెడుతుంది,
శరీరం జీవత్సవం అయింది,
తప్పు చేసినందుకు బాధ వస్తుందా?
చేయని తప్పుకు అనుభవిస్తున్నామా!
చిన్న విషయాన్ని పెద్దగా చూశామా!
కాదు కాదు...
చిన్న మనస్సు కదా, భారాన్ని మోయలేనంటుంది.
మరి కన్నీళ్ళు ఎందుకు వస్తున్నాయి,
బాధను కనుమరుగుచేయడానికేమో.
లోకం నిందిస్తుందా? ప్రశంసిస్తుందా?
అర్థం కాని తికమక.
ముందుకు వెలుదామంటే, పడిపోతానని భయం
వెనుకడుగు వేద్దామంటే, వెనుకే మిగులుతానని బాధ
ఇక నాకు తోడు నీడై నిలిచి, నాలో
ధైర్యాన్ని నింపి ఆత్మస్థైర్యం అవ్వు.



Tejashwini Banka




# తప్పటడుగులు


మారదా! ఈ మానవ సమాజం
ప్రతీకారాలతో ప్రయాణించే, పాడు జనం
ఊహాలోకంలో విహరించే, విచిత్ర జనం
గర్వంతో ఉప్పొంగే, ఈ గాలి జనం
తెలియదు మీకిప్పుడు,
ముఖం చూసుకొని మురిసేవారికి
ముప్పుతిప్పలు ముందుంటాయని.
విర్రవీగే మీ మనస్సుకు చెప్పండి,
వీధులు దాటొద్దని.
కుల్లుకునే మీ కళ్ళకు చెప్పండి,
కర్మను కొనితెచ్చుకోవద్దని.
మిమ్మల్ని అడ్డుకునే చేయి లేదని
తప్పటడుగులు వేయకండి.
తారుమారవుతున్న మీ హృదయాన్ని
హద్దుల్లో ఉంచండి.

## నడిపిద్దాం కాలాన్ని

తొక్కేద్దాం అధర్మాన్ని అదోపాతాలానికి
గడిచింది కాలం,
ఇక సెలువిద్దాం చెడ్డపనికి.
పోరాడుదాం న్యాయం కోసం,
ప్రళయకాలరుద్రుడిలా.
ఖండిద్దాం అబద్దాలశిరస్సుని,
మొదలెడుదాం విధ్వంసాన్ని నేడే.
వేటాడుదాం అధర్మాన్ని లేడి పిల్లలా,
మరిచిపోదాం మాయలోకం గురించి.
ఇక మనం చేసే కొత్త సృష్టికి,
ఆకాశం చల్లబడాలి, నేలపచ్చబడాలి,
ప్రపంచం స్పందించాలి,
కాలం కూడ చేయి కలిపి నడవాలి.



Tejashwini Banka



# నయనం


మమకారాన్ని, మాధుర్యాన్ని పసిగట్టేవి,
కదిలిస్తూనే కన్నీరు తెప్పిస్తాయి,
కాదంటూనే కావాలంటాయి,
నవ్విస్తాయి, కవ్విస్తాయి,
ఆకర్శిస్తాయి, ఆదరిస్తాయి.
ఆదరించే ఆ కళ్ళకు తెలియదు,
గోడలు బద్దలు కొట్టుకొని వచ్చే
జలపాతాన్ని ఆపాలని.
నవ్వించే ఆ నయనానికి తెలియదు,
న్యాయం కోసం నిలబడాలని.
నేర్పించే ఆ నేత్రాలకు తెలియదు,
నవ సమాజాన్ని నిర్మించాలని.
కదలాడే కనులకు తెలియదు,
కష్టించేవారిని కష్టపెట్టద్దని.

# పాదరసం

"ధనం మూలం ఇదం జగత్"
మాటలు రాని వాడిని మాట్లాడిస్తావు,
మాట్లాడే వాడిని మూగబరుస్తావు,
నేనున్నాను అంటు భరోసా ఇస్తావు,
నేను లేకపోతే నీ బతుకేంటి అంటు ప్రశ్నిస్తావు,
గల్లు గల్లు మంటు దగ్గరికి వస్తావు,
చివరికి గుండెలో చిల్లులు పొడుస్తావు,
ఎంత దగ్గరికి తీసుకున్నా దూరం వెలుతావు,
నీకు తెలియదా? నువ్వుంటేనే నాకు విలువ అని.
వచ్చినట్టె వస్తావు, పట్టుకుంటే పాదరసంలా జారుతావు,
మురిపిస్తావు, మెరిపిస్తావు, చివరికి
మత్తులో ముంచేస్తావు,
చదివిస్తావు, చైతన్యపరుస్తావు,
చేతకాని వాడిలా చేసి వెలుతావు.
ఇప్పుడు నిన్ను చూద్దామంటే భయంగా ఉంది,
మనస్సును మారుస్తారో! మనస్ఫర్ధాలు
తెస్తావో తెలియదు కదా!



Tejashwini Banka




## పిలుపు


నా కళ్ళు నలువైపులనిన్నే వెతుకుతున్నాయి,
చల్లగాలి చిన్నబోయి చూస్తుంది నన్నే,
మండుటెండ మాట్లాడుతుంది నాతో,
మనస్సు కళ్ళై ఎదురుచూస్తుంది.
ఆ ప్రక్కన కిటికి ప్రశ్నిస్తుంది,
గోడలు శబ్దాలు చేస్తున్నాయి,
కాని నాకు మాత్రం ముచ్చటేస్తుంది.
నిన్ను వెతకడానికి, నా రెండు కళ్ళు పోటి పడుతున్నాయి,
నా మనసెక్కడుందని చూస్తే, అది నీ
కౌగిలిలో వాలిపోయింది.
ఇక నేను చెప్పేస,
నన్ను దీనంగా చూసేవాటికి,
నేను నీ మనస్సుని హత్తుకోవడానికి వచ్చేసానని,
ఒకేసారి గుండెలో దడ పెరిగింది,
నువ్వనుకున్న కాని, తరువాత గమనించా
అది నువ్వు కాదు, ప్రపంచమంతా నిన్ను
పిలిచే పిలుపు అమ్మ.

## సుతారి

ఎవరికి చెప్పను నీ పంచాంగ
పుస్తకం మంటల్లో కాలుతుందని,
ఎవరికి తెలుసు కళ్ళు లేని కాలం
కాలికా అయి కథనాన్ని మార్చేస్తుందని,
ఎవరూహించెదరు భూతల్లి
నిను మునివేళ్ళతో ముద్దాడ్తదని,
నీ గొంతు వినని ఆ మొదటి గది
సగమెండిన పంటపొలమైంది.
నీవు లేని కాలం మాకు
3 రిక్షాలకారైంది,
నీకై ఎదురుచూసిన మా కన్నీళ్ళకు
కొలమానువే లేదు,
ఈత వచ్చిన జీవిత ప్రవాహానికి
తలవంచావు.
నీవు లేని మా ఆనందం అంతా
ఇక శూన్యాకాశంలోనే,
సోమవారం రాత్రి ఎంత
శ్రావ్యంగా మాట్లాడావు,
మొదటిసారి గాలిపై కోపం వచ్చింది,
నను నిద్రనుండి లేపి నువు లేవని
గుర్తుచేసింది,
కాలం అంతేలే, కష్టించేవారిని
కాల్చుక తింటననే చూస్తది.



Tejashwini Banka



# చేపలు గాలిలో ఎగరలేవు

నేను ఒంటరినని ఎందుకేడుస్తున్నావు?
ఒంటరి యోదుడినని ధైర్యంగా ఉండు.
ఎంటీ?
వాన చినుకులు కూడ వెక్కిరిస్తున్నాయా?
నువ్వు పోగొట్టుకున్న విలువేగా,
ఆనాడు విర్రవీగిన నీ
ఊహలకు రెక్కలొచ్చాయి,
ఈనాడు ఎద తలుపులు మూసుకోవలసి వచ్చింది.
ప్రయాణం నిస్సహాయంగా ఉందా,
దారిద్ర్యపు ఓడను నిర్మించుకుంది నువ్వేగా,
అసాధ్యాలను సాధించగలనన్న
అహంకారం మానుకో,
ఎంత ప్రయత్నించినా
చేపలు గాలిలో ఎగరలేవు,
పావురాలు నీటిలో ఈదలేవు,
కాలం బెదిరించిందని బిత్తర పోకు,
ముందు ఇది నువు చేసిన పనేగ.
ఏమైంది?
గుండె గంటలా వినిపిస్తుందా!
భయపడకు ఓఆర్ఎస్ తాగి
ఓపికతో బతుకు .

Tejashwini Banka

# హత్తుకున్నాయి

మట్టి వాసన మనస్సుని తాకుతుంది,
ఆ మేఘాలు చిన్న చిన్నవైన వాటి
పిల్లల్ని భూమండలానికి జారవిడుస్తున్నాయి.
ఆ చల్లని నీటి బిందువులు,
నుదిటిని ముద్దాడుతున్నాయి.
రెండు కనులతలుపులు మూసుకున్నాయి,
పెదాలు చిరునవ్వుని వెదజల్లుతున్నాయి.
సిరోజాలు ఆ చల్లని గాలిని ఆస్వాదిస్తూ,
నాట్యం చేస్తున్నాయి.
ఆ చెట్టు మీద కోయిల కుహూ కుహూ
మంటు, భావాలను తెలియబరుస్తుంది.
జంట నెమళ్ళు ప్రేమించుకుంటున్నాయి,
అందమైన జుంకీలబరువుని భరిస్తున్న
ఆ చెవులు ప్రకృతి శబ్దాలను పరిశీలిస్తున్నాయి.
వాన చినుకులు ఒకటిగా వచ్చి
తనువును హత్తుకున్నాయి.



Tejashwini Banka



## యముడినై వెంటాడుతా


అక్షరాలలో చూపించలేని నీ ప్రేమని,
ఆకాశంతో పోల్చనా!
నిస్సహాయులకు నీటినిచ్చె నీ నిజాయితిని,
నవ కవిత్వంలో దాచనా!
ఆప్యాయంగా దగ్గరికి తీసే, నీ
ఔనత్యన్ని హద్దుకోనా!
నను నడిపించే నిన్ను నాన్నలా తలువనా!
అవసరాలు తీర్చే అమ్మలా కొలువనా!
చూడు...,
నీ నమ్మకాలను నిలబెట్టడానికి
నదిలా పరుగెడుతా,
నీ అపజయాలపాలిట
యముడినై వెంటాడుతా.
నీకు కన్నీళ్ళు రాకుండా కాపలా కాస్తా,
నీ కలలను నెరవేర్చడానికి
నేను కాలగర్భంలో కలవడానికి కూడా సిద్ధం.
నను నమ్మి,
ముందుకు నడిపిస్తావు కదా!

## ఆడపిల్ల

ఆడపిల్లా అని ఎందుకంటారు?
ఆడికి వెలుతామనా! అత్తగారింటికి,
ఇక మా జీవితమంతా అక్కడే అని
అలా పిలుస్తారేమో.
తెలిసి తెలియని వయస్సులో
తెలసుకోలేనంత బాధ్యత అప్పగిస్తారు,
తెలసుకునేలోగ తెలియదని నిందిస్తారు.
మా జీవితం మీ కాలుకింద దుమ్మని
చులకనగా చూడకండి,
కంట్లో పడితే తెలుస్తుంది, దాని సత్తా ఎంటో.
గర్భగుడి లాంటి మా ఒడి, మీకు రక్షణ కవచం.
స్వచ్ఛమైన మా కళ్ళనుండి ప్రేమను ఆస్వాధించరు,
కృష్ణానదిని పరుగులు పెట్టిస్తారు,
కాని మీకు తెలియదు నదికి కోపం వస్తే,
కట్టలు తెంచుకుని మీ జీవితాన్ని చిత్తు చేస్తుందని.



Tejashwini Banka



## గుర్తొచ్చింది

ఏమైందో తెలియదు,
ఒకేసారి తనువు జలధారగా మారింది.
మొదటి సారి గాలి నాతో
సంభాషించింది,
పేపర్ ప్రశ్నిస్తుంది,
క్యాలెండర్ కాళ్ళ దగ్గరికొచ్చి కూర్చుంది,
గడియారం ముల్లు కొట్టాలన్నట్టు చూస్తుంది,
ఎన్ని మాట్లాడినా నాకున్న ఒక్క నోరు
మూగబోయింది.
ఇంటిదారి చూపే కిటికీ తలుపులు మూసుకున్నాయి,
ఎందుకొచ్చావని ప్రశిస్తుంది,
ఒకేసారి కన్ఫ్యూజన్ గదిలోకి వెళ్ళాను,
కిందికి వంగి చూసా,
క్యాండిల్ చెప్పింది,
నీ జీవితంలో నన్ను వెలుగించమని,
క్యాలెండర్ చెప్పింది, రోజులు గడుస్తున్నాయి
రన్నింగ్ మొదలు పెట్టమని,
సమయం చెప్పింది, సమరానికి సిద్ధం కమ్మని,
కిటికీ చెప్పింది, నా నుండి ప్రపంచాన్ని చూడమని,
పేపర్ అడిగింది నీలి రంగు చీర కట్టమని,
అప్పుడు గుర్తొచ్చింది, అన్న మాట
ఎందుకెళ్ళావన్న విషయం మర్చిపోవద్దని.

Tejashwini Banka

## చెమటలు పట్టిస్తా

నా భవిష్యత్తుకై నడుం వంచిన నిన్ను,
నవలోకానికి పరిచయం చేస్తా.
నీ లేత చేతులు నా కొరకు
పదును కొడవలిలైనయి,
నాకై నెత్తుటి ప్రవాహంలో ఈదిన
నీ పాదాలను,
పుణ్య గంగలో కడుగుతా.
ఎండలో చెమటోడ్చిన నీ కష్టాన్ని,
సూర్యునికి చూపిస్తా.
నీకై వేలెత్తి చూపిన వారి చేతులకు,
చెమటలు పట్టిస్తా.



Tejashwini Banka



# కాలనాగుని నేను

బాదెందుకు నీకు నేనున్నాగా,
బతుకు బరువుని మోస్తున్న నీకు
భవిష్యత్తాధారానిస్తా,
అశ్రునేత్రాల్ని తుడవడానికి అపరకాళినై వస్తా,
జాలిగా ఎందుకు చూస్తున్నావ్?
బాధేంత, నీటి బిందువంత
బాల్యంలోనే తెలుసుకున్న.
గాలి ఎగతాలి చేసినా గంభీరంగా
నిల్చోగలను,
నరలోకంతో ఎలా అని చూస్తున్నావా?
నాలుకతో యుద్ధం చేస్తా.
కాలికింద దుమ్ముతో జమగడ్తారని
బయపడకూ,
కంట్లో దూరి కర్రను పట్టిస్తా.
ధైర్యం వ్యసనమైపోయింది,
నన్ను చచ్చేదాక వదలదు.
బెదిరించే కాలం గురించి బాధపడకు,
కాలనాగునై బుసలు కొట్టగలను.
చిల్లర మాటలకై దిగులు పడకు,
చలి చీమనై చిందులేయించగలను.
వింటున్నావా,
నను కనిపెంచిన కల్పవల్లి
నా కన్న తల్లి.

Tejashwini Banka

# విలువ

సూర్యునికేం తెలుసు,
చెమట విలువ
రాజుకే తెలుసు, రథసారధి విలువ
ముళ్ళకేం తెలుసు, బాట విలువ
కళ్ళకే తెలుసు, కాంతి విలువ
నీడకేం తెలుసు, నిజం విలువ
నేలకే తెలుసు, నీటి విలువ
గాలికేం తెలుసు, గుడిసె విలువ
పిట్టకే తెలుసు, చెట్టు విలువ
అజ్ఞానికేం తెలుసు, ఆలి విలువ
శ్రవణునికే తెలుసు, అమ్మ విలువ
కాలునికేం తెలుసు, కలం విలువ
కన్నీళ్ళకే తెలుసు, కవిత్వం విలువ.



Tejashwini Banka



# మనోవేదన

ఎదలో నలిగే వేదనకు ఏం పేరు పెట్టను,
బాధా లేక భ్రమ?
అక్షయపాత్రై నిలిచే అవకాశాన్ని
ఆకారం లేకుండా తుడిపేశారు,
అవకాశవాదులకు అవమానించడం, వెన్నతో పెట్టిన విద్యే,
వెన్నుముక విరిచి నడుం నిల్చోవట్లేదు
అంటే ఏం సమాధానం చెప్పాలి?
దీపం ఎక్కువ వెలుగు పంచుతుందని
సంబరపడ్డ కాని, తరువాత గమనించా
అది కొండెక్కుతుందని.
రంగులమేడను ఎప్పుడు కడతావని
అందరు అడిగేవారే, ఏమని చెప్పను
పునాది ధ్వంసం చేశారనా!
అగ్ని పర్వతంలా దూసుకెళ్తున్న నన్ను
అరచేతితో ఆపేశారు,
కాళ్ళని ముద్దాడిన కెరటాలు
అలలై ఎగసిపడి తరిమికొట్టాయి.
ఎండిన చెరువుకి వస్తానని
మాటిచ్చిన వానచినుకు, వెన్నుపోటు పొడిచింది.
ఆల్చిప్పంటే తెలియని వాడికి, ముత్యం విలువేం తెలుస్తుంది!
కల్ప వృక్షం కావాలనుకున్న నా కలల
చెట్టు, పాపాత్ములకళ్ళలో
పడి కాలిపోయింది.
ఏం చేయగలను, నా ఎదపై కవిత్వం రాయగలనంతే.

Tejashwini Banka

# పోరాడు

పోరాడితే పోయెదేముంది బానిస
సంకెళ్ళు తప్ప, కార్ల్ మార్క్స్
నినాదం నిజం కాదా,
మాలిన్య పడిన మద్దతులకై ఎందుకు
మను ధర్మం ఎప్పుడో మంటల్లో కాలింది.
ఆశయ చీర కాలిబూడిదైందని
నగ్నంగా నిల్చుంటారా?
చిగురాకు చీరను చూపిస్తూ మబ్బులను
ప్రశ్నిస్తే మహావృక్షాలు చేయదా?
అన్ని పనికిరాని భయాలే,
గూడు కట్టుకునే పక్షి ఊహిస్తుందా, చెట్టును నరికేస్తారని.... విది
చీకట్లో నిల్చోని నీడను వెతకడమేంటో,
పిచ్చితనం కాకపోతే.
దారం తెగిన గాలిపటం వైపు పెట్టే
పరుగులు ఏ తీరానికి దారితీస్తాయో, నీకే తెలియాలి.
పొట్టకొచ్చిన పొలం పురుగులు తినేదాక
కోయలేదంటే ఏం అనాలి,
కొడవలి లేదా చేతులు లేవా?
న్యాయం జరగలేదని నలిగిపోవడం దేనికి,
న్యాయ వ్యవస్థ ఉందిగా! ఓ....
లంచం అడుగుతున్నారా? ధర్మాన్ని పెట్టు
దాన్ని మించింది ఏది లేదు.
ఇంకెన్నాళ్ళు మనస్సు పడుతున్న మథనాన్ని,
మజ్జిగగా మలచి పాపాత్ములపొట్ట నింపుతావు.
సలసలమరిగే నెత్తురుని ఎప్పుడు
రుచి చూపిస్తావు,
నీ ఆత్మ విశ్వంలో కలిసినప్పుడా?



Tejashwini Banka



## బతుకు

మధ్య తరగతి బతుకులంటే ఏమనుకున్నారు?
మిట్టమధ్యాహ్నం తిరిగే మినుగురు పురుగే,
విలువలేదు వెలుగులేదు.
ఏళ్ళ కొద్ది దాచుకున్న కన్నీళ్ళున్న ఏం లాభం,
తడారిన పెదాలు తడపలేదు కదా.
ప్యాంట్‌లో పైసా లేకున్నా,
ఫోటోలకు ఫోజులిస్తాం, లేదంటే
కళ్ళజోడు తీసి కాళ్ళదాక చూస్తారుగా.
అర్థరాత్రి బగ బగమంటు చంద్రుడు
ఒళ్ళంతా చెమటలు పట్టెంచినా,
ప్రొద్దున వెరిగుడ్ మార్నింగ్ అంటూ
ఆర్టిఫిషియల్ నవ్వులతో, హైబ్రిడ్ పువ్వుల్లా వికసిస్తాం.
పాములా పాకుతూ పైసలు జేబులోకి, రావడం ఆలస్యం,
నడక నేర్చిన లేగదూడ రన్నింగ్ రేసే.
నెలతిరిగిందంటే చాలు, తుమ్ము
చప్పుడువిని ఉలిక్కిపడ్డ పసివాని బతుకే.
కరంట్ బిల్లు కన్నెర్ర జేసి చూస్తది, టివీ బిల్లు టి20 ఆడ్తది.
ఇన్‌ట్రస్ట్ కొంచం లేటైందో,
అప్పిచ్చినోడి కళ్ళు ఎన్‌కౌంటర్, చేస్తూనే ఉంటాయి.
కంప్యూటర్ కాలంలో లీటర్ల కొద్దీ
వొలకబోసిన ప్లాస్టిక్ ప్రేమలు,
కవిత్వం ఎంత చెప్పినా నవ్వే వస్తది, అనుభవించాల్సిందే.

Tejashwini Banka

## About the Author



**Madhilo Nadilaa** by **Tejashwini Banka** is one of the powerful works in the collection — an ensemble of courage, fragility and many perfect imperfections — is a humble yet profound meditations weaved beautifully in Telugu verse. The idea of accordance among many faculties of human nature stretches out as a recurrent theme in a series of poetic explorations that the poet takes up. The object of expression in Tejashwini's poetry is not merely to pronounce literary pragmatism, but to save the drowning self in the pleasures and perils of human thought. The lesser-known youthful enchants invite her readers to pick their way towards the awakening of thought, which comes, when it does, in a burst of power and delight.

Tejashwini enjoys reading books and Abdul Kalam's 'Wings of Fire' remains an inspiration for her. The young poet chooses to spend time with her mother whenever she can and looks forward to knowing more about mythological stories. She finished her 10th from Akshara High School, Kolvai village and Intermediate from Government Junior College, Beerpoor Mandal, Jagityal District, Telangana. Tejashwini is currently pursuing B.A. II year from TSWRDC(W), Nizamabad.

SCHOOL OF
EMERGING WRITERS
www.schoolofemergingwriters.com

ISBN 978-93-95944-12-0
9 789395 944120